అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 20 : అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉన్నప్పుడే నివారణ చర్యలు వేగవంతంగా చేస్తారని వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలు శనివారం ముగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే 101కు సమాచారం అందజేయాలన్నారు. ఫైర్ సేఫ్టీ అనేది చాలా ప్రధానమన్నారు. ఇటీవల పోచమ్మమైదాన్‌లోని జకోటియా కాంప్లెక్స్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మట్టెవాడ పోలీసులు స్పందించారని, ఈ సందర్భంగా సీఐ తుమ్మ గోపిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ మామిడి భగవాన్‌రెడ్డి, వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, అగ్నిమాపక సహాయ అధికారి జయపాల్‌రెడ్డి, ఫైర్ ఆఫీసర్లు రవీందర్, నాగరాజు పాల్గొన్నారు.

శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలి

సుబేదారి : నగరంలో ఈ నెల 23న హనుమాన్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకుందామని సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి అన్నారు. శనివారం హనుమకొండలోని కమిషనరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ శోభాయాత్ర సజావుగా జరగడానికి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ శుభంనాగ్, హనుమకొండ, వరంగల్ ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, నందిరాంనాయక్, వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, గ్రేటర్ అడిషనల్ కమిషనర్ అనీసుర్ రషీద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న దయాకర్‌రావు

రాయపర్తి, ఏప్రిల్ 20 : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం పలు కుటుంబాలను పరామర్శించారు. పెర్కవేడుకు చెందిన గారె సాయిమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. జయరాంతండా(ఎస్) పరిధిలోని ధర్యాతండాకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు తేజావత్ సంతోష్‌నాయక్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆయా కుటుంబాలను ఎర్రబెల్లి పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, పార్టీ మండల నాయకులు పూస మధు, చిన్నాల రాజబాబు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, బండి అనూష రాజబాబు, బాషబోయిన సుధాకర్ పాల్గొన్నారు. అలాగే, మండలంలో జరిగిన పలు వివాహాలకు మాజీ మంత్రి హాజరై ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ తరపున వధూవరులకు కానుకలు అందించారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ఇల్లందలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వర్ధన్నపేట, ఏప్రిల్ 20: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి నిర్వాహకులకు సూచించారు. ఇల్లంద వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె అధికారులతో కలిసి తనిఖీ చేశారు. వాతావరణంలో మార్పులు వస్తున్నందున మార్కెట్లు, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొస్తున్న ధాన్యాన్ని వెంటవెంటనే తూకాలు వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. వర్షం వస్తే ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్లు అందించాలన్నారు. కాగా, ఒక్కసారిగా ఉరుములతో కూడిన తేలికపాటి వర్షం కురవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వేలాది ఎకరాల్లో ఇంకా రైతులు వరి పంటను కోయాల్సి ఉండడంతో చేతికి వస్తుందో రాదోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745.
NTW-323040

CHANGE OF NAME

★I, Aluvala Ilaiah S/o Chandraiah, Age 38 years, Occ: Teacher, Pedda Mupparam Village, Danthalpally Mandal, Mahabubabad District of Telangana State-506324, have changed/corrected my name from ALUVALA ILAIAH to "ALUVALA BHARGUV CHANDRA" for all my records purposes.
NT-2336

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డాక్యుమెంట్స్ పోయినవి

నేను అనగా బజ్జూరి లక్ష్మి C/o గ్రా॥ తిడుగు. నాకు శివనగర్ (వరంగల్)లో ఇల్లు ఉన్నది. ఇ.నెం. 16-9-273/1, డా.నెం. 5730/07 ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంట్స్ జఫర్‌గడ్ నుంచి హన్మకొండకు వెళ్ళే దారిలో ఎక్కడో పోయినవి. కావున దొరికిన వారు వెంటనే క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Call: 9502593647

మహిళలకు శుభవార్త

★గిజిబాయ్ సెట్విన్ వారి 10 రోజుల వేసవి PPTTC ట్రైనింగ్ ప్రోగ్రాం. ప్లేవే మెథడ్ బోధన. లిమిటెడ్ సీట్లు, Govt. Certificate. 100% Job Placement అవకాశం. Offordable Fee. తేదీలు: 2, మే నుండి 11, మే వరకు. సెల్: 7382733795, హనుమకొండ.
NTW-000

శ్రీకృష్ణ ఆయుర్వేదిక్ క్లినిక్ & మెడికల్ స్టోర్స్

★ కన్సల్టేషన్ సమయం: ప్రతి రోజు సా॥ 5 గం.ల నుండి 8.30 ని.ల వరకు మరియు ప్రతి ఆదివారం ఉ॥ 10 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
Dr. A. APARANJI MD (Ayu),
Cell: 8106820311, 9676729606
NTW-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11634

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ధర్మసాగర్ : మండల కేంద్రంలోని పీఏసీఎస్ సెంటర్‌లో వర్షానికి తడిసిన ధాన్యం

కమలాపూర్ : ఉప్పల్ ఆర్వోబీ వద్ద రోడ్డుపై వరి ధాన్యం కుప్పలపై పరదాలు వేసిన రైతులు

ఎల్కతుర్తి : మార్కెట్‌లోని కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని కుప్ప చేస్తున్న రైతులు

అకాల వర్షానికి తడిసిన ధాన్యం

ధర్మసాగర్, ఏప్రిల్ 20 : అకాల వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని వడ్లు తడిశాయి. ఒక్కసారిగా ఈదురు గాలులతో కుడిన వర్షం రావడంతో రైతులు సెంటర్ల వద్దకు తీసుకువచ్చిన ధాన్యం తడిసిపోయింది. కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో లేకపోవడం వల్లే ధాన్యం తడిసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వారి వద్ద కిరాయి పరదాలు తీసుకొచ్చి ధాన్యంపై కప్పుకున్నారు.

కమలాపూర్ : కమలాపూర్, గూడూరు, ఉప్పల్, అంబాల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షానికి తడుస్తుండడంతో రైతులు కుప్పలు చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోళ్లు వేగవంతం చేయకపోవడంతో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. ఈ క్రమంలో అకాల వర్షంతో ఆ ధాన్యం తడిసి ముద్దయింది.

ఐనవోలు : తడిచిన మక్కజొన్నను ఆరబోస్తున్న రైతు

ఎల్కతుర్తి : మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం వర్షానికి తడిసిపోయింది. కొన్ని రోజుల క్రితమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా, అధికారులు కొనుగోలు చేయలేదు. ఎల్కతుర్తి మార్కెట్ యార్డులో ధాన్యంపై టార్పాలిన్ కవర్లు కప్పినప్పటికీ వాన నీళ్లు కిందకు చేరడంతో ధాన్యం తడిసింది. అలాగే, కొన్ని గ్రామాల్లో వరి పంట నేలవాలడమే కాకుండా గింజలు పెద్ద మొత్తంలో రాలిపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఐనవోలు : అకాల వర్షంతో రైతులు ఆగమవుతున్నారు. శనివారం ఉదయం గాలులు, ఉరుములతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. దీంతో మక్కజొన్న, కల్లాల్లో పోసిన ధాన్యం తడిసింది. కవర్లను కప్పి ఉంచినా మక్కలు, ధాన్యం స్వల్పంగా తడవడంతో రైతులు వెంటనే రోడ్ల వెంట ఆరబోశారు.

జిల్లా జడ్జిల బదిలీలు

వరంగల్ లీగల్, ఏప్రిల్ 20 : వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులతో పాటు లేబర్ కోర్టు న్యాయమూర్తిని బదిలీ చేస్తూ హైకోర్టు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కోకా రాధాదేవిని హైదరాబాద్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా బదిలీ చేయగా, ఆమె స్థానంలో నిర్మలా గీతాంబను నియమించారు. ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్న హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి స్థానంలో సీహెచ్ రమేశ్‌బాబును నియమించారు. లేబర్ కోర్టు న్యాయమూర్తి సత్యేంద్రను హైదరాబాద్‌కు బదిలీ చేయగా ఆయన స్థానంలో ఎవరినీ నియమించలేదు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

బాలరాజు(ఫైల్)

ఐనవోలు, ఏప్రిల్ 20: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. వెంకటాపురం గ్రామానికి చెందిన కాసుకొండ బాలరాజు(32) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత సంవత్సరం ఆయన కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడు. కుమార్తెకు చిన్నతనం నుంచి మానసిక స్థితి సరిగా లేదు. రెండు నెలల క్రితం తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. పది రోజు క్రితం తండ్రి అనారోగ్యానికి గురయ్యాడు. కష్టాలు అధికం కావడంతో భార్య కవితతో చెప్పుకొని బాధపడేవాడు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన బాలరాజు శుక్రవారం మధ్యాహ్నం ఐనవోలులోని జామాయిల్ తోట వద్ద క్రిమిసంహారక మందు తాగాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అతడిని కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

సుబేదారి, ఏప్రిల్ 20 : కుటుంబ కలహాలతో వివాహిత శనివారం ఆత్మహత్య చేసుకున్నది. సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలోని రాంనగర్‌కు చెందిన శైలజ భర్త శ్రీనివాస్ వేధింపులకు గురిచేయడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సుబేదారి పోలీసులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

మంటలు అంటుకొని యువతికి తీవ్రగాయాలు

భర్తే నిప్పంటించాడని బంధువుల ఆరోపణ

కరీమాబాద్, ఏప్రిల్ 20 : ఓ యువతి మంటల్లో కాలిన ఘటన వరంగల్ నాయుడుపంపు సమీపంలో జరిగింది. బాధితురాలి బంధువుల కథనం ప్రకారం.. వరంగల్ చార్‌బౌళికి చెందిన అస్మా అనే యువతి మజార్ అనే యువకుడిని ఇటీవలే ప్రేమ వివాహం చేసుకుంది. వారు నాయుడు పంపు సమీపంలో నివాసముంటున్నారు. పెళ్లయిన తర్వాత మజార్ ఆమెను ఇబ్బందులకు గురిచేసేవాడు. శనివారం అతడు అస్మాకు నిప్పంటించాడు. కాలిన గాయాలతో ఉన్న బాధితురాలిని మజార్ ఎంజీఎం దవాఖానకు తీసుకొచ్చి పరారయ్యాడని ఆరోపించారు. విచారణ చేపట్టి మజార్‌కు తగిన శిక్ష వేయాలని బంధువులు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పది మంది మైనర్ డ్రైవర్లను సోషల్ సర్వీస్‌కు తరలింపు

సుబేదారి, ఏప్రిల్ 20 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో ద్విచక్రవాహనాలు నడిపిన పదిమంది మైనర్ డ్రైవర్లను సోషల్ సర్వీస్‌కు తరలించినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షుకూర్ తెలిపారు.

కాళోజీ జూనియర్ కాలేజీని మూసివేయాలి

డీఐఈవోకు ఐక్యవిద్యార్థి సంఘాల వినతి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 20 : వేసవి సెలవుల్లో ఎలాంటి తరగతులు నిర్వహించొద్దని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కాళోజీ కాలేజీని మూసివేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్ చేశారు. శనివారం డీఐఈవో గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. కన్నం సునీల్, హకీం నవీద్, బైరపాక ప్రశాంత్, బొట్ల మనోహర్, గడ్డం నాగార్జున, కుమ్మరి శ్రీనాథ్, అరిస్టాటిల్, నాగరం మణితేజ, సాంబరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్/కాజీపేట, ఏప్రిల్ 20 : గ్రేటర్ పరిధిలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం వడ్డేపల్లి బండ్‌పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రహరీతో పాటు వ్యూ డెక్, సైకిల్ ట్రాక్, ల్యాండ్ స్కేపింగ్ పనులను జూన్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. కరీంనగర్ రహదారి ఎల్లాపూర్ వద్ద నిర్మిస్తున్న గ్రాండ్ ఎంట్రెన్స్, ఎనుమాముల బాలాజీ నగర్ జంక్షన్ వద్ద సుందరీకరణ పనులను పరిశీలించారు. నర్సంపేట రహదారిపై నిర్మిస్తున్న గ్రాండ్ ఎంట్రెన్స్‌ను పరిశీలించి నెల రోజుల్లో స్టీల్ పనులు పూర్తి చేయాలన్నారు. క్రిస్టియన్ కాలనీ కమ్యూనిటీ హాల్, ఎస్ఎన్ఎం క్లబ్ వద్ద జంక్షన్ సుందరీకరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్‌వో రాజేశ్, ఈఈలు రాజయ్య, సంజయ్‌కుమార్, డీఈలు సంతోష్‌బాబు, రవికుమార్, సారంగం, రంగారావు, కృష్ణమూర్తి, అజ్మీరా శ్రీకాంత్, ఏఈలు హరికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్, సంపత్‌రెడ్డి, శ్రీను, స్మార్ట్‌సిటీ ప్రతినిధి ఆనంద్ వోలేటి పాల్గొన్నారు.

కాజీపేట : వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వద్ద పనులు పరిశీలిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలి..

వరంగల్ : ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య పనులు నిర్వహించాలని గ్రేటర్ కమిషనర్ ఆదేశించారు. శనివారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు తమ పరిధిలో ఎన్ని కిలోమీటర్ల డ్రైనేజీ ఉందో అవగాహన ఉండాలన్నారు. డ్రైనేజీ శుభ్రం చేసిన తర్వాత స్థానికుల సంతకాలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య పనులను డిప్యూటీ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నగరంలోని ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ తీరును వారంలో రెండు రోజులు పరిశీలించాలన్నారు. 66 డివిజన్లలో మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి, నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో సీఎంహెచ్‌వో రాజేశ్, వెటర్నరీ అధికారి గోపాల్‌రావు, శానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, నరేందర్ పాల్గొన్నారు.

వ్యయ పరిశీలన రిజిస్టర్లను సమర్థవంతంగా నిర్వహించాలి

కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకుడు ధీరజ్ సింగా

వరంగల్/ఖిలావరంగల్, ఏప్రిల్ 20 : ఎన్నికల వ్యయ పరిశీలన రిజిస్టర్లను సమర్థవంతంగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల పరిశీలకుడు ధీరజ్ సింగా ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో తూర్పు అసెంబ్లీ నియోజవర్గ ఏఆర్‌వో అశ్వినీ తానాజీ వాకడేతో ఆయన భేటీ అయ్యారు. ఎన్నికల వ్యయ సంబంధ అంశాలపై చర్చించారు. వ్యయ సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్లతో పాటు ఎన్నికల సంబంధించిన ఖర్చుల రికార్డులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోదం, ఆమోదయోగ్యం కాని ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వీఎస్‌టీ, వీవీటీ బృందాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యయ పరిశీలకురాలు మానస, అకౌంటింగ్ బాధ్యులు బీరానాయక్, లింగస్వామి పాల్గొన్నారు. కాగా, వరంగల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను ధీరజ్‌సింగా సందర్శించారు. స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్ బృందాల లైవ్ స్ట్రీమింగ్‌ను పరిశీలించారు. కంట్రోల్ రూమ్ పని తీరును అడిగి తెలుసుకొని సలహాలు, సూచనలు అందించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు డీఏవీపీ, డీఐపీఆర్ రేట్లు, ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, సోషల్ మీడియా, ఫేక్ న్యూస్, పెయిడ్ న్యూస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకూ సోషల్ మీడియా యాక్టివ్‌గా కొనసాగించాలన్నారు. రాజకీయ ప్రచారాల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డ్ చేసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో శ్రీనివాస్, నోడల్ అధికారులు రాంరెడ్డి, అయూబ్ అలీ, ఏవో శ్రీకాంత్, సోషల్ మీడియా సభ్యులు విష్ణు, రామకృష్ణ, రాజ్‌కుమార్, లైజన్ ఆఫీసర్ నయీం పాల్గొన్నారు.

ఖిలావరంగల్ : కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న ధీరజ్ సింగా

మాట్లాడుతున్న నామాల సత్యనారాయణ

'బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి'

నర్సంపేట రూరల్, ఏప్రిల్ 20: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన క్లస్టర్ బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కొడారి రవన్న, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ బాధ్యులు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్ రెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి, కడారి కుమారస్వామి, తాళ్లపిల్లి రాంప్రసాద్, మచ్చిక నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందుకున్న ఎన్‌సీసీ కెడెట్లు

ఎన్‌సీసీ కెడెట్లకు సర్టిఫికెట్ల ప్రదానం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 20 : హనుమకొండ ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాలలో స్కూల్ స్థాయిలో రెండు సంవత్సరాల ఎన్‌సీసీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు శనివారం హెచ్ఎం జీవీ రామారావు, పాఠశాల ఎన్‌సీసీ అధికారి వాసు సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు వెపన్ ట్రైనింగ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ఫైరింగ్, మ్యాప్‌రీడింగ్ విభాగాల్లో శిక్షణ పొంది ఉత్తీర్ణత సాధించారని వారు తెలిపారు.

రేపు జేఎన్ఎస్‌లో బాక్సింగ్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 20 : హనుమకొండ, వరంగల్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని బాక్సింగ్ క్రీడాకారుల(మెన్ అండ్ ఉమెన్)కు ఈ నెల 22న జేఎన్ఎస్‌లో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు బాక్సింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతరాజు రాజేందర్ తెలిపారు. 2006 జనవరి 1 నుంచి 2007 డిసెంబర్ 31 మధ్య జన్మించిన వారు అర్హులని, ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్, మెడికల్ సర్టిఫికెట్, 4 ఫొటోలు తీసుకురావాలని సూచించారు. ఎంపికైన వారు ఈ నెల 26 నుంచి 28 వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

24 నుంచి హ్యాండ్‌బాల్ ట్యాలెంట్ హంట్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 20 : హనుమకొండ జేఎన్ఎస్‌లో ఈ నెల 24, 25, 26 తేదీల్లో 6వ తెలంగాణ హ్యాండ్‌బాల్ ట్యాలెంట్ హంట్ అండర్-15 బాయ్స్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 50 జట్ల వరకు పాల్గొంటాయని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబర్చిన సుమారు 100 మందికి నెలరోజుల పాటు కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సాంబశివరావు, ఇట్యాల శ్రీనివాస్, విజయ్, నవీన్ పాల్గొన్నారు.

ముల్కనూరు ప్రత్యేకాధికారిగా వీరేశం

భీమదేవరపల్లి, ఏప్రిల్ 20 : ముల్కనూరు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో వీరేశం శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జీపీ రికార్డులను పరిశీలించారు. కార్యదర్శి పూర్ణచందర్ ఉన్నారు.

కాజీపేట మీదుగా స్పెషల్ రైళ్లు

కాజీపేట, ఏప్రిల్ 20 : వేసవి ప్రయాణికుల రద్దీ దృష్ట్యా కాజీపేట మీదుగా పలు ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్-దానాపూర్ మధ్య 07021/07022 నంబర్లతో వారాంతపు రైళ్లను నడుపుతున్నారు. ఈ నెల 18, 28, మే 2, 9, 16, 23, 30, జూన్‌లో 6, 13, 20, 27 తేదీల్లో, దానాపూర్-సికింద్రాబాద్ మధ్య ఏప్రిల్ 21, 28, మేలో 5, 12, 19, 28, జూన్‌లో 2, 9, 16, 23, 30 తేదీల్లో రైళ్లు నడుపనున్నారు. ఈ స్పెషల్ రైలు కాజీపేటకు ప్రతి గురువారం ఉదయం 10:43 గంటలకు చేరుకుంటుందని, దానాపూర్- సికింద్రాబాద్ స్పెషల్ రైలు ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు చేరుకుంటుందని తెలిపారు. అలాగే, 07051 హైదరాబాద్-రక్సెల్‌కు ప్రతి శనివారం, 07419 సికింద్రాబాద్-దానాపూర్ ప్రతి శనివారం, 07255/07256 సికింద్రాబాద్ - పాట్నా- సికింద్రాబాద్ మధ్య ప్రతి గురు, శుక్రవారం, 03226 సికింద్రాబాద్-దానాపూర్ మధ్య ఆదివారం, 04122 సికింద్రాబాద్- సుబేదార్ గంజ్‌ల మధ్య శనివారం, 02575 హైదరాబాద్-గోరఖ్‌పూర్ మధ్య శుక్రవారం, 070007 సికింద్రాబాద్- రక్సెల్ మధ్య బుధవారం, 07051 హైదరాబాద్- రక్సెల్ మధ్య శనివారం, 05294 సికింద్రాబాద్-ముజాఫర్‌పూర్ మధ్య గురువారం, 07005 సికింద్రాబాద్-రక్సెల్ మధ్య సోమవారం, 05304 మహబూబ్‌నగర్-గోరఖ్‌పూర్ మధ్య ప్ర